క్లుప్తంగా

దరఖాస్తుల పరిశీలన

ధన్వాడ: బీసీలకు అందిస్తున్న రూ.1 లక్ష సాయం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను మండల పరిషత్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ సద్గుణ పరిశీలించారు. మంగళవారం దరఖాస్తు చేసుకున్నవారి దుకాణాలు, ఇళ్ల వద్దకు వెళ్లి విచారణ చేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

నారాయణపేట: ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి మంగళవారం పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం పంపిణీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు వరం లాటిందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల వారు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



మరికల్: జిల్లా స్థాయి క్విజ్ పోటీలో కన్మనూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చడంతో మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులు వారిని అభినందించారు. ఆర్థిక అక్షరాస్యతపై ఆర్‌బీఐ నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు వినోద్, గాయత్రిలు ప్రథమ బహుమతి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ నర్సిములు, హెచ్‌ఎం లక్ష్మి పాల్గొన్నారు.

'అల్లూరి'కి ఘన నివాళి



మక్తల్: భారత స్వాతంత్రోద్యమ సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళిలర్పించారు. కార్యక్రమంలో వినయ్, నరేస్, నగర కార్యదర్శి వంశీ, నిఖిల్, రామాంజనేయులు, నితిన్, రాజు, నిహాల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం



కోస్గి: ఎన్నో దశాబ్దాలుగా ఉద్యమాలు జరిగినప్పటికీ ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను గుర్తించి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌కు ప్రజలు ఓటేసి అధికారం ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. హాత్ సే హాత్ జోడో పాదయాత్ర పేరుతో చేపట్టిన పాదయాత్ర రెండోరోజు మంగళవారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో కొనసాగింది. కార్యక్రమంలో వార్ల విజయ్‌కుమార్, రఘువర్ధన్‌రెడ్డి, తుడుం శ్రీనివాస్, బెజ్జు రాములు, రమేష్‌రెడ్డి, కౌన్సిలర్లు గోవర్ధన్‌రెడ్డి, భాను నాయక్, ఇద్రీస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నియామకం చేపట్టాలి

ఊట్కూర్: మండలంలోని పెద్దపోర్ల పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలని కోరుతూ మంగళవారం నారాయణపేట పట్టణంలోని డీఈఓ కార్యాలయంలో సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్‌కు గ్రామస్తులు వినతిపత్రం అందించారు. పాఠశాలలో 220 మంది విద్యార్థులు ఉంటే.. కేవలం నలుగురు టీచర్లు ఉన్నారని, వారిలో ఒకరిని పెద్దచింతకుంట పాఠశాలకు డిప్యూటేషన్‌పై పంపించారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రవి, నరేశ్, గోవింద్, పెద్దకృష్ణ, రాము, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణాలు కాపాడవచ్చు

నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలో స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన లభించిందని అధ్యక్షుడు డాక్టర్ మదన్ మోహన్‌రెడ్డి అన్నారు. రక్తదానం చేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రక్త దానంతో ప్రాణాలు కాపాడవచ్చన్నారు. గురు పౌర్ణమిని పురస్కరించుకొని 43 మంది రక్తదానం చేయడం సంతోషకరమన్నారు.

డిప్యూటేషన్ల రద్దుపై వినతులు

నారాయణపేట రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో అవసరానికి తగ్గట్లు విద్యాశాఖ చేపట్టిన డిప్యూటేషన్ల ప్రక్రియ సరిగ్గాలేదని పలువురు టీచర్లు విమర్శిస్తున్నారు. ఈ మేరకు కొందరు ఉపాధ్యాయులు తమకు అర్హత లేకున్నా హైస్కూళ్లకు కేటాయించారని, ఆంగ్ల మాధ్యమంలో చదువుకుంటే తెలుగు భోదించాలని ఆదేశాలు ఇచ్చారంటు వాపోయారు. మంగళవారం డీఈఓ కార్యాలయానికి వచ్చి వినతిపత్రాలను అందించారు. దీనిపై పూర్తి స్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఇంచార్జీ డీఈఓ రవీందర్ తెలిపారు.

ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం

- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
- మక్తల్ పెద్ద చెరువు నింపేందుకు ఏర్పాట్లు



అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్: ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ శివారులోని పెద్ద చెరువుకు భీమా కాల్వ నుంచి నీటిని విడుదల చేసేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గ్రావిటి కెనాల్ నుంచి నీటిని తరలించేందుకు కావాల్సిన మరమ్మతు పనులను ఆయన పరిశీలించారు. అనంతరం సంగంబండ చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గ్రావిటి కెనాల్ నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీటిని తరలిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆయన చెరువులకు నీటి తరలించే కాల్వలకు పరిశీలించి, ఎక్కడైనా గండ్లు పడితే వెంటనే పరిశీలించి మరమ్మతు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో మహిపాల్‌రెడ్డి, గాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, నేతాజీరెడ్డి, ఈశ్వర్, రైతులు తదితరులు ఉన్నారు.

రాకేష్ కుటుంబానికి అండగా ఉంటాం

మాగనూర్: మండలంలోని నేరడగం గ్రామానికి చెందిన ఆటో బస్వరాజ్‌గౌడ్ కూమారుడు రాకేష్(22) సోమవారం తెల్లవారుజామున పొలంలో నారుమడికి నీళ్లు పెట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మంగళవారం ఉదయం గ్రామానికి చేరుకున్ని మృతిదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ అశోక్‌గౌడ్, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, ఈశ్వర్‌యాదవ్, కాశప్ప ఉన్నారు.

అన్ని కులాలకు సముచిత స్థానం

మక్తల్: రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు సముచిత స్థానం కల్పిస్తుందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పట్టణంలో భవసార క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తెల్లవారుజామున భవానీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వనభోజనాలు చేశారు. ఉమమహేశ్వర ఆలయం నుంచి భవానీ మాత ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను భవసార సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భవసార క్షత్రియ సమాజ్ అధ్యక్షుడు బోడికే రామకృష్ణ, రామకృష్ణరావు, కార్యదర్శి సత్యనారాయణరావు, శోభన్‌బాబు, శ్రీనివాస్‌రావు, నీలకంఠం, అంబాజీరావు, మహేంద్రకార్, రాధాకిషన్, లక్ష్మన్‌రావు, రామకృష్ణ, ఆనంద్, జీవన్, సుబాష్, శివాజీరావు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికత పెంపొందించడమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న రామాచార్యులు

ధన్వాడ: తిరుమల తిరుపతి దేవస్థానం వారి సౌజన్యంతో నారాయణపేట ఎడ్యుకేషనల్ ఎంపవర్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధార్మిక వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు నీడ జిల్లా కన్వీనర్ శెట్టి రమేష్, టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ కార్యక్రమం నిర్వాహకులు రామాచార్యులు మంగళవారం తెలిపారు. స్థానికంగా బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమవేశంలో మాట్లాడారు. విద్యార్థుల్లో ఆధ్యాత్మిక, ధార్మిక విలువలు పెంపొందించి వారిలో సృజనాత్మకత వెలికితీసేందుకు కథ చెబుతారా, ఊ కొడుతాం విషయంపై ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో భారత, భాగవత, రామాయణ, భగవద్గీత, పంచతంత్ర, కథలలో ఏదేని ఒక అంశంపై సంక్షిప్త ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 12 నుంచి వివిధ స్థాయిల్లో పోటీలు ఉంటాయని అన్నారు. వివరాలకు హెచ్‌ఎం రమేష్ 9848983639, రామాచార్యులు 9347540005 సంప్రదించాల్సిందిగా కోరారు.

కాంగ్రెస్ అధికారంలో రావడం ఖాయం



సుజేంద్రశెట్టిని సన్మానిస్తున్న పార్టీ నాయకులు

మరికల్: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ పనితీరుపై ప్రజలు విసిగిపోయారని, రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని పార్టీ జాతీయ నాయకులు సుజేంద్రశెట్టి అన్నారు. మంగళవారం మరికల్‌లో బోనాల వేడుకలకు హజరై అమ్మవారిన్ని దర్శించుకున్నారు. అనంతరం పార్టీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. అమరుల త్యాగంతో వచ్చిన తెలంగాణను ఓ కుటుంబం నియంతలా పరిపాలించడం దౌర్భాగ్యమన్నారు. ఇలాంటి వారిని మరోసారి గెలిపిస్తే రాష్ట్రాన్ని నిలువునా దోచుకోవడం ఖాయమన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ప్రజల స్థితిగతులు మారుతాయన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు వీరన్న, కృష్ణయ్య, రామకృష్ణ, హరీష్, మొగులప్ప పాల్గొన్నారు.

కోటకొండ మండలం ఏర్పాటుపై ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్: కోటకొండను మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి మంగళవారం క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. సాధన సమితి నాయకులు సమావేశమై చర్చించుకుని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వేపూరిరాములు, ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యేకు ప్రజల ఆకాంక్షను వివరించారు. సీఎం కేసీఆర్‌తో చర్చించి వెంటనే కోటకొండను మండలంగా ప్రకటింపచేయాలని కోరారు. కార్యక్రమంలో కెంచె శ్రీనివాసులు, రాము, చెన్నప్పయాదవ్, కాశీనాథ్, యాదగిరి, వెంకట్రాములు, బలరాం పాల్గొన్నారు. సాధన సమితి ఆధ్వర్యంలో కోటకొండ శిబిరంలో 56వ రోజు దీక్షలు కొనసాగాయి. మున్నూరుకాపు సంఘం నాయకులు దీక్షలో కూర్చున్నారు. కార్యక్రమంలో మోహన్, రాములు, లక్ష్మయ్య, నర్సింహులు, సత్యప్ప, కిష్టప్ప, నారాయణ, రాజు, నర్సిరెడ్డి, చంద్రప్ప, రవికుమార్, సురేష్, మల్లేష్, లక్ష్మికాంత్ పాల్గొన్నారు.

ఆర్‌బీఐ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

నారాయణపేట రూరల్ : రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా తొమ్మిది మండలకేంద్రాల్లో గత నెల 27న నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలకు మంగళవారం జిల్లా స్థాయి పోటీలను ఏర్పాటు చేశారు. మండల స్థాయిలో దాదాపు వంద పాఠశాలల నుంచి 132 జట్లు పాల్గొనగా వారిలో ప్రతీ మండలం నుంచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను ఎంపిక చేశారు. వీరిలో మొదటి స్థానంలో నిలిచిన తొమ్మిది జట్లకు స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. వీరిలో వినోద్, గాయత్రి (జడ్పీ స్కూల్- కన్మనూర్) ప్రథమ స్థానంలో నిలిచి రూ.5వేల నగదు బహుమతి పొందారు. అదేవిధంగా లక్ష్మీనారాయణ, నాగేష్ (జడ్పీ స్కూల్-మాగనూర్)లు ద్వితీయ స్థానంలో నిలిచి రూ.4వేలు, అఖిల, మాధురి (టీఎస్‌డబ్ల్యుఆర్‌ఎస్-నారాయణపేట)కు తృతీయస్థానంలో నిలిచి రూ.3వేల నగదు పురస్కారం అందుకున్నారు. ఇక ప్రథమ స్థానంలో నిలిచిన జట్టు సభ్యులు ఈ నెల 10న జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎల్‌డీఎం విజయ్‌కుమార్, ఏఎంఓ విద్యాసాగర్ పాల్గొన్నారు.

ఘనంగా బోనాల వేడుక



హన్మన్‌పల్లిలో బోనాల వేడుక

నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలో మంగళవారం బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. సివిల్ లైన్, సెంటర్ చౌక్, సరాఫ్ బజార్ మీదుగా ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారికి పుసుపు, కుంకుమార్చనలు, పుష్పాభిషేకం, విశేష పూజలు చేశారు. ఎస్‌ఎస్‌కె సమాజ్ మడి మంగళవార్‌పేట ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను చేపట్టి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ధన్వాడ: మండలంలోని హన్మన్‌పల్లి, ధన్వాడ, యంనోనిపల్లి గ్రామాల్లో మంగళవారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు.

దామరగిద్ద: మండలంలోని విఠలాపూర్ గ్రామంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నర్వ: మండల కేంద్రంలో పోలేరమ్మకు బోనమెత్తారు. అంబలి నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం ఆ అంబలిని తమ గొర్రెలు, ఇళ్లపై చల్లుకున్నారు. సాయంత్రం రాయిచూర్ నుంచి తీసుకొచ్చిన పెద్ద గజమాల అలంకరణతో అందంగా బస్తాబు చేసిన బోనాలు, వేపాకుతో ఊరేగింపుగా బయలుదేరారు. కోళ్లు, పొటేళ్లు, మేకలు అమ్మవారికి బలి ఇచ్చారు. బోనాల పండగకు అన్ని ఏర్పాట్లును సర్పంచు పెద్దింటి సంధ్య, వైస్ ఎంపీపీ వీణావతి, గ్రామ పెద్దలు చేపట్టారు.

హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోండి

నారాయణపేట: షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు చెందిన రాష్ట్ర స్టడీ సర్కిల్‌లో సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు జూలై 5 నుంచి హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చని డీఎస్‌సీడీఓ కన్యకుమారి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాత పరీక్షను సికింద్రాబాద్ సర్దార్‌పటేల్‌రోడ్‌లోని యూనివర్సిటీ పీజీ కాలేజీ, దోమల్‌గూడలోని ఏవీ కాలేజీ, నాంపల్లిలోని సరోజిని నాయుడు వనితా మహా విద్యాలయ తదితర చోట్ల నిర్వహిస్తారన్నారు. ఉదయం 10.30 గంల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు.

డబ్బులు తీసుకునేందుకు ఇబ్బందులు

ధన్వాడ: ప్రభుత్వం రైతుబంధుతో పాటు వరి కొనుగోలు డబ్బులను రైతుల ఖాతాలో జమచేయడంతో డబ్బులను తిసుకునేందుకు రైతులు బ్యాంకుల వద్ద బారులు తీరుతున్నారు. మండలంలోని కొండాపూర్ ఏపీజీవీబీ బ్యాంకు వద్ద డబ్బుల కోసం పడిగాపులు కాశారు. కానీ బ్యాంకులో నగదు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. ఒక్కొక్కరికి రూ. 10వేలకు మించి ఇవ్వడం లేదని రైతులు వాపోయారు.

కార్యవర్గం ఎన్నిక

నారాయణపేట: జిల్లా ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 621/14 – టీఎస్ఎస్‌పీడీసీఎల్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం రాష్ట్ర ప్రతినిధులు ఆనంద్, బాబుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రిజినల్ సెక్రటరీగా గోవింద్‌నాయక్, రిజినల్ ప్రెసిడెంట్‌గా వెంకటన్న, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజేశ్‌ఖన్నాతో పాటు కార్యవర్గంలో వివిధ హోదాల్లో జహంగీర్‌పాషా, అంబ్రీష, బస్వరాజ్, వెంకటేశ్, రాజునాయక్, రాజు, రామక్రిష్ణలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నాయకులు నారాయణనాయక్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

మద్దూరు: మోదీ ప్రభుత్వం తొమ్మిదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై బీజేపీ నాయకులు మంగళవారం మండలంలోని అచ్చంపల్లి, అప్పిరెడ్డిపల్లి, రెనివట్ల, మద్దూరు తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. మండలంలోని 12 బూత్‌లలో 'మేరా బూత్‌సబ్‌సే మజ్బూత్' కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర ఉడిపి జిల్లా కార్యదర్శి గురుప్రసాద్, మండల అధ్యక్షుడు శంకర్, ప్రధాన కార్యదర్శులు సాయిలు, రవికుమార్, నాయకులు వెంకటయ్య, చందుగౌడ్, గుండప్ప, కన్కప్ప, రాములు, రాముడునాయక్, నరహరిచారీ, నర్సిములు, అశోక్, శ్రీనివాస్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి

ఊట్కూర్: మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అటవీశాఖ అధికారి సంతోష్‌కుమార్ మాట్లాడుతుండగా ఊట్కూర్‌లో జింకల బెడద అధికంగా ఉందని, పంటలు వేసిన రైతులు నష్టపోతున్నారని ఎంపీటీసీ హన్మంతు ఆందోళన వ్యక్తం చేశారురు. దీంతో అటవీశాఖ బీట్ ఆఫీసర్ సంతోష్ మాట్లాడుతూ గతంలో పనిచేసిన కలెక్టర్ హరిచందన కృష్ణ మండలంలోని ముడుమాల్ శివారులో జింకల సంరక్షణకు 75 ఎకరాల భూమిని కేటాయించించారని కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం నివేదికలు పంపించడం జరిగిందని తెలిపారు.

సభ్యులు సభా మర్యాదలు కాపాడాలి

మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు సభా మర్యాదలను కాపాడాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సర్వ సభ్య సమావేశం అనంతరం ఎంపీపీ చాంబర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులతో గౌరవంగా మాట్లాడాలని సూచించారు. కొందరు ఎంపీటీసీలు ప్రతి సమావేశంలో అధికారులపై అసభ్యంగా, ఏకవచనంతో మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బయలుదేరి మక్తల్‌కు వెళ్లారు. సమావేశంలో జెడ్పీటీసీ అశోక్‌కుమార్, అరవింద్ కుమార్, సుధాకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల నిరసన

బీజేపీ ఎంపీటీసీలు హన్మంతు, కిరణ్‌కుమార్ సమావేశాన్ని బహిష్కరించి బయటికి వెళ్లడంతో విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎంపీటీసీలకు మద్దతుగా ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న సీఐ రాంలాల్, ఎస్ఐ రమేశ్ నిరసన కారులను శాంతింపచేశారు.

హరితహారం లక్ష్యం చేరుకోవాలి

మరికల్: ప్రణాళిక బద్ధంగా మొక్కలు నాటి హరితహారం లక్ష్యం చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మరికల్ మండలంలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో అప్పంపల్లి, మరికల్‌లో హరితహారం కింద నాటుతున్న మొక్కలను పరిశీలించారు. నాటిన మొక్కలను సంరక్షించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాంకోటి, ఎంపీడీఓ యశోదమ్మ, ఆర్ఐ సుధాకార్‌రెడ్డి పాల్గొన్నారు.

నారాయణపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరిహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించేందుకు కృషి చేయాలని జిల్లా రవాణాశాఖ అధికారి వీరస్వామి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని రవాణాశాఖ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి మాట్లాడారు. నేడు నాటే మొక్కలే భవిష్యతు కార్యాచరణకి జీవనాధారమవుతాయన్నారు. ఏఓ విద్యాసాగర్, సిబ్బంది సుర్జాన్, రామకృష్ణ, రవి , శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్యకు ఘననివాళి

నారాయణపేట: ప్రభుత్వం ఆదేశానుసారం బీసీ సంక్షేమ, అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో మంగళవారం దొడ్డి కొమరయ్య వర్ధంతి జిల్లాకేంద్రంలో నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయ ప్రజావాణి హాల్‌లో ఆయన చిత్రపటానికి అధికారులు పూలమాలాలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డీబీసీడీఓ క్రిష్ణమాచారి, సివిల్‌సప్లయ్ డీఎం హతిరాం, ఎస్సీడీఓ కన్యాకుమారి, సీపీఓ గోవిందరాజులు, డీపీఓ మురళీ, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీ నిధుల మంజూరుపై హర్షం



ఎంపీని సన్మానిస్తున్న పాలక సభ్యులు

నర్వ: సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి అభ్యర్థన మేరకు ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి నర్వ విండో సొసైటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంపై పాలక సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నర్వ విండో కార్యాలయం ఆవరణలో సీసీ నిర్మాణానికి రూ.10 లక్షలు, ఎక్లాస్‌పూర్ సొసైటీ కార్యాలయానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జయరాములు శెట్టి, విండో చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మన్న, డైరెక్టర్లు పల్లె శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, లింగన్న, వెంకటేశ్వర్‌రెడ్డి, వివేకనందరెడ్డి, నాయకులు రాంచంద్రరెడ్డి, దండు అయ్యప్ప, శ్రీకాంత్‌రెడ్డి, చిన్నారెడ్డి, తదితరులున్నారు.

విద్యారంగంపై నిర్లక్ష్యం తగదు



కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందిస్తున్న ఏబీవీపీ నాయకులు

నారాయణపేట రూరల్: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై చూయిస్తున్న నిర్లక్ష్యాన్ని విడనాడాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇంతియాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ఎనిమిది సంవత్సరాలుగా ప్రభుత్వ విద్యాలయాల్లో కనీస సౌకర్యాలు కల్పించలేకపోయిందని, సరిపడ బోధకుల నియామకం చేపట్లేదని విమర్శించారు. రెగ్యులర్ పర్యవేక్షకులు లేక విద్యావ్యవస్థ కుంటుపడిందని, ఉపాధ్యాయులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. స్కాలర్‌షిప్పులు, ఫీజు రియాంబర్స్‌మెంట్లు వెంటనే విడుదల చేయాలని, టీఆర్‌టీ ప్రకటన చేసి ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ ఏఈకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో లక్ష్మణ్, వినయ్, అరుణ్, వెంకటరమణ, చరణ్‌రెడ్డి, వంశీ, వివేకానందరెడ్డి, ఆకాష, వంశీ, సతీష్, వెంకటేష్, నవీన్, రామ్‌రెడ్డి, వరుణ్ పాల్గొన్నారు.

చదువుతోనే బంగారు భవిష్యత్



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఉపసర్పంచ్ రామిరెడ్డి

మాగనూర్: పెగడబండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చిన యూనిఫాం , పాఠ్యపుస్తకాలను ఉప సర్పంచ్ రామిరెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాలు, దుస్తులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద విద్యార్థులకు ఇది ఒక వరంలాంటిదని తెలిపారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపించి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేందర్, సింగిల్‌విండో డైరెక్టర్ నర్సిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నర్సింహారెడ్డి, వార్డుసభ్యులు వెంకట్‌రెడ్డి, సురేష్, తిప్పయ్య, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం విత్తనాలు విక్రయిస్తే చర్యలు



ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న ఎస్ఐ, ఏఓ

కృష్ణా: ఫర్టిలైజర్ దుకాణ యజమానులు రైతులకు నాసిరకం విత్తనాలు విక్రయిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ విజయభాస్కర్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు టైరోడ్డులోని ఎరువుల దుకాణాల్లో ఏఓ సుదర్శన్‌గౌడ్‌తో కలిసి తనిఖీలు చేశారు. ప్రధానంగా దుకాణాల్లో నాసిరకం విత్తనాలు, ఎరువులు, కాలం చెల్లిన మందులను విక్రయించకూడదని ఆదేశించారు. అదే విధంగా దుకాణం దారులు విక్రయించిన ప్రతి దానికి బిల్లులు ఇవ్వాలన్నారు. ఎవరైనా దుకాణందారులు రైతులను మోసం చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి

మాగనూర్: జిల్లా, మండల పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లు తమ సమస్యలు గుర్తించి వెంటనే పరిష్కరించాలని కోరుతూ గత నెల 26 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నా నేటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని స్వీపర్ల సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షుడు అమ్మపల్లి అంజనేయులు వాపోయారు. మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ స్వీపర్లకు కనీస వేతనం రూ. 27 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.1,623 వేతనం పొందుతున్న వారికి తేది 17 అక్టోబర్ 2016 నుంచి నేటీ వరకు పాత బకాయిలు సుమారు రూ.2.33లక్షలు వెంటనే చెల్లించాలని కోరారు. స్వీపర్లందరినీ ఫుల్‌టైం ఉద్యోగలుగా గుర్తించాలన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని తెలిపారు.